# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 328 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 11-1-2025 | వెల : .రూ. 5.00




## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

### మళ్లీ 18వ తేదీన తెరుచుకోనున్న బడి తలుపులు

హైదరాబాద్,
తెలంగాణలో సంక్రాంతి పండుగ హడావుడి మొదలైంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఎందుకంటే రేపట్నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు కాబట్టి. స్కూల్ విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పాఠశాలలకు వెళ్లారు. రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలకు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.

-మిగతా 2 లో



## సాగుయోగ్యమైన భూమికే రైతు భరోసా

### 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను

-మిగతా 2 లో



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

- తెలంగాణకు రూ.3,637
- ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు

న్యూఢిల్లీ,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం

-మిగతా 2 లో



## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

- ఫార్మూలా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు
- 700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

కరీంనగర్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఫార్మూలా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు.

-మిగతా 2 లో




## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

### -హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణ
### -నిధుల విడుదలకు అనుమతులపై ప్రశ్నలు

హైదరాబాద్,
ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగింది. శుక్రవారం దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు

-మిగతా 2 లో

## గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ



- రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు
- బ్రాండ్ ఎపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం
- నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన

-మిగతా 2 లో



## చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

### ఉదయం వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని స్థితి
### వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు

న్యూఢిల్లీ, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు యూపీ, పంజాబ్, జార?ండ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు

-మిగతా 2 లో



## లొట్టపీసు కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే..?

- పార్టీని ముందుకు తీసుకెళ్లేదెవరో..
- పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ ఇదే
- పెద్దాయన ఫామ్‌మౌజ్ వీడి వస్తారా అన్నది అనుమానమే

హైదరాబాద్,
బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి

-మిగతా 2 లో

# సాగుయోగ్యమైన భూమికే రైతు భరోసా

(మొదటి తరువాయి)

ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్ధేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

(మొదటి తరువాయి)

మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే పక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# లొట్టపీసు కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే..?

(మొదటి తరువాయి)

తమ సానూభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్మ్యూలా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతే÷–స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని మున్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసుకుంటానని ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు.

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

(మొదటి తరువాయి)



రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

# నేటి నుంచి సంక్రాంతి సెలవులు



(మొదటి తరువాయి)

18వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఇక జూనియర్ కాలేజీలకు జనవరి 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు. 17న పునఃప్రారంభం కానున్నాయి. సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కూడా తరగతులు నిర్వహించకూడదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

(మొదటి తరువాయి)

పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

(మొదటి తరువాయి)




ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది. అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

### తెలుగు పంచాంగం 11/1/2025, శనివారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:56
తిథి:
శుక్ల పక్ష ద్వాదశి
ప్రారంభం: జనవరి 10 ఉదయం 9:50
ముగింపు: జనవరి 11 ఉదయం 11:36
నక్షత్రం:
కృత్తిక
ప్రారంభం: జనవరి 10 ఉదయం 5:54
ముగింపు: జనవరి 11 ఉదయం 7:22
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 12:50 నుండి 2:25 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:33 నుండి 10:56 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:43 నుండి 3:06 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 6:50 నుండి 7:32 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: రాత్రి 12:10 నుండి 1:44 వరకు

పండితుల సూచన:
శనివారం రోజున శనేశ్వరుడి పూజ, నీలం లేదా లోహానికి దానం చేయడం శుభప్రదం. ద్వాదశి రోజు విష్ణు పూజ మరియు ఏకాదశి వ్రతమును ముగించడం విశేష పుణ్యఫలాలను అందిస్తుంది.

# అక్రమ మైనింగ్ పై ఉప ముఖ్యమంత్రికి పోతుగంటి అశోక్ ఫిర్యాదు

**కద్తాల్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కద్తాల్ మండల పరిధిలో చల్లంపల్లి గ్రామ శివారులో సాగుతున్న అక్రమ మైనింగ్ వ్యవహారంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి పోతుగంటి అశోక్ వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, 165 సర్వే నంబర్ పరిధిలో ఉన్న 23 ఎకరాలు బీద ప్రజలకు కేటాయించిన భూములు. గత ప్రభుత్వ హయాంలో శ్రీ మాక్స్ మైనింగ్ సంస్థ రాజకీయ నాయకుల అండతో ఈ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని మైనింగ్ నిర్వహిస్తోంది. ఆర్డీఓ నివేదిక ప్రకారం, ఈ భూములు "నాట్ సరెండర్ ల్యాండ్" కింద రిజిస్టర్ అయినప్పటికీ, రాజకీయ మరియు ఆర్థిక బలంతో నివేదికను పట్టించుకోకుండానే మైనింగ్ కొనసాగిస్తున్నారు. గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ మైనింగ్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందే




కాకుండా, బీద ప్రజలు తమ హక్కులను కోల్పోతున్నారని చెప్పారు. బీద రైతులు తమ జీవనోపాధి కోసం భూములపై ఆధారపడుతుంటే, ఈ అక్రమ మైనింగ్ వారి జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందని వాపోయారు. భూములను తిరిగి హక్కుదారులకు అప్పగించి, అక్రమ మైనింగ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కద్తాల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్, చల్లంపల్లి మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు ఈ సమస్యను తీర్చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. బీద ప్రజల హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మైనింగ్ కార్యకలాపాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ప్రజల భూములను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. వివరాల పరిశీలన తర్వాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ మైనింగ్ కారణంగా భూములపై ఉల్లంఘన కొనసాగితే, గ్రామస్తులు న్యాయపరమైన పోరాటానికి సిద్ధమవుతున్నట్లు స్పష్టం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సేవలు ప్రశంసనీయం

**కద్తాల్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

లయన్ ఎస్. నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ తో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కద్తాల్ బస్టాండ్ ఆవరణలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మొదటి వైస్ గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీల్స్ ఆన్ వీల్స్ వెహికల్ ని అద్భుతంగా వినియోగిస్తున్న క్లబ్బులలో ఆమనగల్ క్లబ్ ఒకటని, ప్రతి వారం సభ్యుల జన్మదినోత్సవాలు, బంధువుల జన్మదినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా ఈ వెహికల్ ను ఉపయోగించి హంగర్ రిలీఫ్ కార్యక్రమాన్ని క్లబ్ నిర్వహించడం సంతోషదాయకమని చెప్పారు. జిల్లాలోని క్లబ్బులలో అత్యున్నతంగా, అధిక సంఖ్యలో సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా కంటి వైద్య శిబిరాలు, మెగా వైద్య శిబిరాలు నిర్వహించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ముందువరుసలో ఉందని చెప్పారు.




క్లబ్ పి.ఆర్.ఓ పాషా మాట్లాడుతూ, ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో 300 మందికి అన్నదానం చేయడం జరిగిందని చెప్పారు. క్లబ్ అధ్యక్షుడు పి. లక్ష్మారెడ్డి వైస్ గవర్నర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మహేష్, కోశాధికారి జి.నరసింహ, సీనియర్ సభ్యులు జూలూరు రమేష్, దూదే రాజేందర్ యాదవ్, లియో తరుణ్, జల్కం రమేష్, దాసు శ్రీనివాస్, రాజు, పి.ఆర్.ఓ పాషా, కందుకూరు సభ్యులు, జిల్లా అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఆమనగల్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్ విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆమనగల్ టౌన్, అమంగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు, మరియు మంగళ్ పల్లి, చింతలపల్లి, మెడిగడ్డ, శంకర్ కొండ గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున ఈ సమయానికి వినియోగదారులు సహకరించాలని ఆమనగల్ సబ్ స్టేషన్ ఏఈ కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు సర్వే పై సమీక్ష నిర్వహించిన జిల్లా పరిషత్ కార్యనిర్వాహణాధికారి గోపాల్




**వెల్దండ, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఈరోజు వెల్దండ మండల పరిధిలోని ప్రజా పరిషత్ కార్యాలయాన్ని నాగర్ కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వాహణాధికారి గోపాల్ సందర్శించారు.
వెల్దండ మండల పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇల్లు సర్వేపై మండల పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వెల్దండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. సత్యపాల్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్, ఇన్‌ఛార్జి సూపరింటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ మేరీ గీతాంజలి స్కూల్ విద్యార్థిని హర్షిత కుంగ్ ఫు స్పైరింగ్ విభాగంలో ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ కైవసం

–స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్, కరస్పాండెంట్ రాజన్ అబ్రహం చేతుల మీదుగా మెడల్, సర్టిఫికెట్ అందజేత



**షాద్ నగర్, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణం లోని కుంట్ల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ మాస్టర్ సాయినాథ్ అధ్యర్యంలో జరిగిన 38 వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ ) అధ్యర్యంలో సెంట్ మేరీ గీతాంజలి స్కూల్ విద్యార్థిని హర్షిత స్పైరింగ్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ కైవసం చేసుకుంది. స్కూల్ కరస్పాండెంట్ రాజన్ అబ్రహం విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానించి సర్టిఫికెట్,గోల్డ్ మెడల్ అందజేశారు .ఈ సందర్భంగా బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో అమ్మాయిలు, చిన్నపిల్లలు దృడంగా తయారు కావాలంటే కుంగ్ ఫు, కరాటే నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కిరణ్, ఇంద్ర, స్కూలు ఉపాధ్యాయులు మాణిక్యం పిటి, నరేష్,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే పుణ్య ఫలం లభిస్తుంది

–వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తో ఉత్తర ద్వార దర్శనంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
–హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత
–షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే పుణ్యఫలం లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... హిందూ సనాతన ధర్మం ప్రకారం వైకుంఠ ఏకాదశి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున సూర్య భగవానుడు ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటారని అన్నారు. ఈ రోజున మనం ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుందని అన్నారు. ఆ శ్రీమన్నారాయణ మూర్తి అనుగ్రహంతో పాటు భవ బంధనాలన్నీ కూడా తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి మనకు దర్శనమిస్తారని అన్నారు. కాబట్టి ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి అన్నారు. ఆ స్వామివారి చల్లని చూపులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో నాయకులు కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరి బస్వం అప్ప, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, రాయికల్ శ్రీనివాస్, మాధవులు, అంజి యాదవ్, బచ్చలి నరేష్, మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, నందిగామ శేఖర్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ కబీర్ భాయ్

–సేవలో ఎప్పుడు ముందుండాలి
–ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
–ప్రభుత్వ కళాశాల లో క్రీడాసామాగ్రి అందజేత

**షాద్ నగర్, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



ప్రజాసేవ కు మంచి హృదయం ఉండాలి. స్పందించే గుణం ఉండాలి. అలాంటి మంచి గుణం, స్పందించే తత్వం షాద్ నగర్ క్రికెట్ క్లబ్ ప్రధాన అధ్యక్షులు, కాంగ్రెస్ యువనేత, షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కబీర్ భాయ్ సొంతం.క్రీడాకారులను ప్రోత్సహించడం లో ఎప్పుడు ముందుండే కబీర్ అహ్మద్ వారిని ప్రోత్సహించి ముందుకు సాగుతూ క్రీడాకారులకు కావాల్సిన సామాగ్రి అందజేస్తూ తన దానగుణం తో మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న నూతన కళాశాల భవనం కు తనవంతు సాయంగా కళాశాల విద్యార్థులకు క్రీడాసామాగ్రి అందజేశారు. క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్ బోర్డ్స్, రింగ్ బాల్స్, షటిల్ బ్యాట్స్,తదితర సామాగ్రి తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కళాశాల విద్యార్థులకు అందజేశారు. ఇంతకుముందు కూడ కళాశాల కొరకు 100 కుర్చీలు తనవంతు సాయం గా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎల్లప్పుడూ క్రీడాకారులను ప్రోత్సహస్తున్న కబీర్ అహ్మద్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి,బస్వం అప్ప, పురుషోత్తం రెడ్డి,భార్గవ్ రెడ్డి,వీర్లపల్లి అన్వార్,తంగళ్లపల్లి శంకర్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# అమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ





**అమనగల్లు, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా మిగిలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాలను వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాల భవనానికి రూ. 2.50 కోట్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనానికి రూ. 4.50 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 13 నెలలు కావస్తున్నా వాటిని పట్టించుకోకపోవడం బాధకరమని అన్నారు. శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి జోక్యం చేసుకొని ఆ పనులను వెంటనే పూర్తి చేసి జూనియర్ కాలేజీ భవనాన్ని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును వినియోగంలోకి తెచ్చి విద్యార్థులకు మరియు ఆమనగల్లు చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, కమటం వెంకటయ్య, సురేందర్ రెడ్డి, యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఎనుమల్ల రమేష్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయక్, ఈశ్వర్ నాయక్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్, నాగిళ్ళ జగన్, వరికుప్పల గణేష్, మహేష్ నేత, శ్రీరాములు, తోట కృష్ణ యాదవ్, దార యాదయ్య, శివ, బయ్య దేవేందర్, గణేష్ నాయక్, పల్లె గిరి, కుమార్, విక్రమ్, జంగయ్య, మాల్యా నాయక్, మణిపాల్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగ సందర్భంగా ఇంటి భద్రత కోసం సైబరాబాద్ పోలీస్ సూచనలు

**సైబరాబాద్, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సైబరాబాద్ పోలీసులు సంక్రాంతి పండగకు ఊరికి వెళ్ళే ప్రజలకు దొంగతనాల నివారణ గురించి ముఖ్య సూచనలు జారీచేశారు.
పోలీసుల సూచనల ప్రకారం, ప్రజలు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు పెట్టకుండా, వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవాలని ఆదేశించారు. బీరువా తాళాలు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద కానీ ఉంచకూడదని సూచించారు. వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి, తాళాలు వెంట తీసుకెళ్లాలని తెలిపారు. ఇంటి తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్ళెం పెట్టకూడదని, నాసిరకం తాళాలు వాడకుండా, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలని సూచించారు. ఇంటి ముందు చెప్పులు ఉంచడం, గేటుకు లోపల నుంచి తాళం వేయడం వంటి భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి




బయటకి వెళ్లేపుడు ఇంట్లో మరియు బయట లైటు వేసి ఉంచాలని, పేపర్ బాయ్ మరియు పాలు వేసే వారికి రావద్దని చెప్పాలని సూచించారు. నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించుకోవాలని, కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా భద్రత పెరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని, డీవీఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలని, మొబైల్ యాప్ ద్వారా కెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందని అన్నారు. బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలు తీసుకోకూడదని, విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. బయటికి వెళ్ళే విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని హెచ్చరించారు. ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలని, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, అడ్మిన్ ఎస్ఐ బలరాం నాయక్ లతో సంప్రదించవచ్చని తెలిపారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు





**తుక్కుగూడ, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి స్వయంభూ దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తి, ఆధ్యాత్మికత, వైభవం మేళవించిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారి ప్రత్యేక అలంకరణ భక్తుల మనసులను ఆకట్టుకుని, ఆధ్యాత్మిక భావాలను మేల్కొలిపింది. వైకుంఠ ఏకాదశి వేడుకలలో భాగంగా స్వామివారి అలంకరణ అత్యంత శోభాయమానంగా సజీవంగా నిలిచింది. ఈ ప్రత్యేక రోజున ఆలయ ప్రాంగణం పూల తోరణాలతో అలంకరించి, దీపాలతో ప్రకాశవంతమైంది. భక్తులు స్వామి సన్నిధిలో సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించి, తమ కుటుంబ శ్రేయస్సుకు దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలు అనువంశిక ధర్మకర్తలు శేషం జగన్నాథాచార్యులు మరియు శేషం శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. వారి నిష్ఠతో ఈ దేవస్థానం



ఆలయ సంస్కృతిని కాపాడుతూ భక్తుల విశ్వాసానికి కేంద్రంగా నిలుస్తోంది. ఈ వేడుకలకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ నిర్వాహణను మరియు వేడుకల ఘనతను ఆమె ప్రశంసించారు. స్వామివారి ఆశీస్సులతో తన జీవితంలో భక్తి భాగస్వామ్యాన్ని అనుభవించగలిగినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. స్వామివారి పాదాలకు తమ అర్చనలతో భక్తులు తమ అంకితభావాన్ని వ్యక్తం చేశారు. వైకుంఠ ద్వారం సర్వదైవిక శాంతి, ధార్మికతను అందించేలా భక్తుల హృదయాలను మరిచిపోనివిధంగా స్పృశించింది. ఈ వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తి, ఆనందం, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి. ఆలయ నిర్వహణలో చూపిన శ్రద్ధ, భక్తుల భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని మరింత విశిష్టతతో నింపాయి. ఈ విధమైన వేడుకలు ఆలయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# ముగ్గులతో ముస్తాబైన శ్రీ కాకతీయ హై స్కూల్

## పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు



**షాద్ నగర్, జనవరి 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ పట్టణం లోని భాగ్యనగర్ కాలనీలో శ్రీ కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్యర్యంలో నిర్వహించిన ముగ్గులు, డ్రాయింగ్ పోటీల్లో స్కూల్ విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొని స్కూల్ మైదానం లో రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి ముగ్గులు,హ్యాపీ న్యూ ఇయర్ ముగ్గులు గొబ్బేమ్మ లతో ముస్తాబు చేసి అలరించారు. తరువాత డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

## -వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలగాలి - నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**తిరుపతి, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో ఈరోజు తెల్లవారుజామున మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ మరియు తెలంగాణా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాస్, ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు.వారితో పాటు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్,రాజవర్ధన్ రెడ్డి,రవి కుమార్ గిరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలిగి, పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవర్ధన్ రెడ్డి కోరారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగాశ్రీ గోదా రంగనాథ స్వామిని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు



**షాద్ నగర్, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మొగిలిగిద్దలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గోదా రంగనాథ స్వామినీ ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా దర్శించు కొనీ ప్రత్యేక పూజలు నిర్వహించడం పురోహితుల ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వార దర్శనం ఎన్నో జన్మలో పుణ్యమని ఈ సందర్భంగా గందే సురేష్ మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన గందే సురేష్ ని అన్మారి మురళి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళి,నీల రవీందర్,మల్లిపెద్ది శ్రీనివాస్ పసుపుల,రాజేందర్ ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులు సాంప్రదాయానికి ప్రతీకలు

## -అనూస్ పాఠశాల డైరెక్టర్ లు అరుణ వెంగల్ రెడ్డి, స్వాతి రెడ్డి



**వనపర్తి, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
భారతీయ పండుగలు వాటి విశిష్టతలను భావితరాలకు తెలిసే విధంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు అనూస్ పాఠశాల డైరెక్టర్లు అరుణ, స్వాతి రెడ్డిలు అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా వనపర్తి పట్టణంలోని అనూస్ పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగవల్లులు సాంప్రదాయానికి ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించచమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

– పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ – శ్రీ చల్లా నరసింహా రెడ్డి




**కడ్తాల్,జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని గత వారం రోజులుగా జరుగుతున్న మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ట్రోఫీ విజేత బహుమతీ ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ శ్రీ చల్లా నరసింహా రెడ్డి, సినీ నటుడు ప్రభాస్ శ్రీను, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నర్సింహా, బటర్ఫ్లై సిటీ ఈడి రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా విన్నర్ మొదటి బహుమతి కడ్తాల్ ఈగల్స్ కు 30,116/-, రెండవ బహుమతి రన్నరప్ కడ్తాల్ స్మాషర్స్ 20,116/- జట్లు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన రాష్ట్ర చైర్మన్ శ్రీ చల్లా నరసింహా రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించచమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పూర్తి సహకార స్పాన్సర్ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా జరుగుతున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ విజయవంతంగా జరిగిందని, ఈ య్నొక్క టోర్నీ మా నాన్న గారు కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా నిర్వహించడం చాలా సంతోషంగాందన్నారు. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ను నిర్వహించిన యువతను, సహకరించిన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. తనవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని, ఇదే రీతిలో పోటీలను కొనసాగించాలని అన్నారు. టోర్నమెంట్ దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బీఖ్యా నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హేన్మ నాయక్, బిసి సంక్షేమ మండల అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్, బీసీ సంక్షేమ నాయకులు పాలాది ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కడ్తాల్ పట్టణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వడ్డే రాజు, నాయకులు జహంగీర్ అలి, సత్యం యాదవ్, జంగీర్ బాబా, యాదగిరి రెడ్డి, మంకీ శ్రీను, కడారి రమేష్, సిద్దిగారి దాసు, గణేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఆర్గనైజర్స్ సన్నీ అనీల్ గౌడ్, దేవేందర్ గౌడ్, మహేందర్ రెడ్డి, కేశని మహేష్, చెగురి మహేష్, సంతోష్ , మూడ రవి, ఇమ్రాన్ బాబా, అశోక్ రెడ్డి, కుకుట్ల మహేష్, హర్ష గ్రామ యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లమాల శ్రీనయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**డిండి, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డిండి మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చల్లమాల శ్రీనయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నేడు డిండి మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామంలో చల్లమాల శ్రీనయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూం నాగార్జున రెడ్డి, సమిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాల్ రెడ్డి, లక్ష్మమ్మ, కొర్ర రవి, రామ చంద్ర, బద్దెల శ్రీనివాస్ యాదవ్, లక్మి తిరుపతి నాయక్, మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్, సిపిఐ నాయకులు శైలేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమిది సాయి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరద్వార దర్శనం మోక్షదాయకం

-విఠలేశ్వర పాండురంగస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వైకుంఠ ఏకాదశి పర్వదిన పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం మోక్షదాయకమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పట్టణ బ్రాహ్మణ వీధిలో ఉన్న విఠలేశ్వర పాండురంగస్వామిని వార్డు కౌన్సిలర్ బండారు.కృష్ణ ఆహ్వానం మేరకుమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తరద్వారం దర్శనం మోక్షదాయకం అని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా ఆశీర్వదించాలని పాండురంగ స్వామినీ వేడుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ,మురళీ శర్మ సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించారు. నిరంజన్ రెడ్డివెంట వాకిటిశ్రీధర్ నందిమల్ల.అశోక్,కె.మాణిక్యం, ఉంగ్లమ్. తిరుమల్,నాగన్న యాదవ్,చిట్యాల. రాము,డాక్టర్ డ్యానియల్,పి.శ్రీనివాసులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హెచ్ పి ఎల్ సీజన్ 2 క్రికెట్ పోటీలు ప్రారంభం



**గోపాల్ పేట్, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గోపాల్ పేట్ మండల కేంద్రంలో హనుమండ్ల గడ్డ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. హనుమండ్ల గడ్డ కాలనీ పెద్దలు సంగనమోని బాలయ్య, కొంకలి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, శరత్ బాబు లు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబం ధాలు పెంపొందుతాయన్నారు. యువత క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగా లన్నారు. చెడు వ్యసనాలకు లోను కాకుం డాఆటలపై దృష్టి సారించాలని సూచించారు. టోర్నీ విజేతకు రూ.15 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకి రూ. 5 వేల నగదుతోపాటు మెమొంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నీలో హనుమాన్ల గడ్డ లయన్స్, లెవెన్ వారియర్స్, హనుమాన్ల గడ్డ గేమ్ చేంజెర్స్, బెంగాల్ టైగర్స్, హనుమండ్ల గడ్డ ఐకాన్ స్టార్స్, ప్రాంచైజీలు పాల్గొన్నాయి. ప్రతిభగల క్రీడాకారు లను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీలు దోహ దపడతాయన్నారు. అదేవిధంగా టోర్నమెంట్ నిర్వాహకులను కాలనీ పెద్దలు అభినందించారు.

## రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చార కొండ వెంకటేష్ ను కలిసిన మాజీ సర్పంచ్ నరేష్ నాయక్



**చారకొండ, జనవరి 10 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
చారకొండ మండలానికి చెందిన చారకొండ వెంకటేష్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యునిగా నియమించింది. శుక్రవారం హైదరాబాదులో ఆయనను మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు అంగోత్ నరేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో అభివృద్ధికి కృషి చేయాలని వెంకటేష్‌ను అభినందిస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు చేసి, విద్యార్థులకు అనుకూలంగా రూపకల్పన చేయాలని నరేష్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కడ్తాల్, జనవరి 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ పట్టణ సమీపంలో ఉన్న బటర్ఫ్లై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులకు హరిదాసు వేషధారణ గావించడమే కాకుండా భోగిమంటలు, గొబ్బిళ్లు, ముగ్గులు వేయించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల వ్యవస్థాపకులు శ్రీశేషగిరిరావు, సహా వ్యవస్థాపకులు రమేష్ బాబు, సినీ నటుడు ప్రభాస్ శ్రీను, పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కడ్తాల్,జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామపంచాయతీలో (SPL ) సాలార్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టోర్నమెంట్ నిర్వాహకులు విజయవంతంగా టోర్నమెంట్ను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ పంతు నాయక్ సాయిలు నాయకులు బాబా జంగయ్య కుమార్ నరేష్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డిదంపతులు

**వనపర్తి, జనవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారుజామునే భక్తులు చేరుకున్నారు వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి , తుడి శారదా రెడ్డి దంపతులు తెల్లవారుజామునదేవాలయానికి చేరుకొని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా దర్శనముచేసుకున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవలో పాల్గొని స్వామివారి పల్లకి మోసారు. అనంతరం వెంకటేశ్వర స్వామి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు అయ్యలూరి రఘునాథం శర్మ, వేదపండితులు వారిని ఆశీర్వదించి, శేష వస్త్రాలు సమర్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఆయు రారోగ్యలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. వైకుంఠ ఏకాదశి రోజు తెల్లవారుజామునే స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే ఎంతో పుణ్యం కలుగుతుందని



ప్రజలందరూ ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవాలని కోరారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శోభాయ నంగాఅలంకరించారు. అనంతరం వారి శ్రీమతి శారద తో కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తిరుమల మహేష్, కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, యాపర్ల రామిరెడ్డి, సత్య శీలా రెడ్డి, వేలాదిభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పతి మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరమని: కొప్పు భాష



**యాచారం జనవరి 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండల కేంద్రంలో తిరుమలేశుని గుట్ట పై వైకుంఠ ఏకాదశి సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు భాష ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన ప్రతి మనిషి దైనందిత జీవితంలో ఆధ్యాత్మిక చింతనను అలవరుచుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు సవాళ్ళని ఎదుర్కొని, ఒత్తిడిని అధిగమించడానికి, మానసికంగా, ప్రశాంతంగా ఉండటానికి మనకు ఆధ్యాత్మిక చింతన ఎంతగానో అవసరమని తెలిపారు. ఆ విష్ణుమూర్తి దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు .

## వాటర్ ట్యాంక్ లీకేజీ పునరుద్ధరణ

**యాచారం జనవరి 10 (నీలగిరి ప్రెస్**



యాచారం మండలం పరిధిలోని మాల్ గ్రామపంచాయతీ లో ఒకటవ వార్డులో వాటర్ ట్యాంక్ లీకేజీ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు . ఈ సమాచారాన్ని యాచారం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి మాల గ్రామ ప్రజలు బెల్లి దేవేందర్, బెల్లి ఇంద్రమ్మ శ్రీనివాస్ తో తెలుపగా ఐదువేల రూపాయలతో లీకేజ్ మరమ్మతులు చేయించారు వాటి ప్రజలు ఈ సందర్భంగా శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిమ్మరాజు అంజయ్య, ఐతగొని సత్యనారాయణ , చౌదరిపల్లి శేఖర్, చౌదర్పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగోత్ వెంకటేష్ సహకారంతో క్రీడా సామాగ్రి అందజేత




**యాచారం జనవరి 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
ఆల్మైటీ ఫౌండేషన్ అధ్యక్షులు ఆంగోత్ వెంకటేష్ సహకారంతో అండర్ -19 యువకులకు క్రికెట్ బ్యాట్, బాల్, వికెట్ కిట్ లను తక్కళ్లపల్లి తండా మాజీ ఉప సర్పంచ్ జరుప్ల విజయ్ కుమార్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రమావత్ సుధాకర్, రమావత్ నరేందర్, సభావత్ రాజేష్, రమావత్ రిమాజీ, సబావత్ సురేష్, రమావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారుల

## అష్టలక్ష్మి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం



**ఎల్బీనగర్ జనవరి 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకుని విష్ణుమూర్తిని దర్శించి భక్తులు విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాల దగ్గర బారులు తీరారు. కొత్తపేట అష్టలక్ష్మి దేవాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుండి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త , రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త దర్శనం చేసుకొని ప్రత్యక పూజలుఅభిషేకాలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం శ్రీ మహావిష్ణువును ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఉత్తర ద్వార దర్శనం ఇస్తున్న స్వామివారిని దర్శించుకోవడానికి భారీగా భక్తులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఆరానిక్ ప్రొడక్షన్ వార్షికోత్సవం

**పాల్గొన్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి**

**దేవరకొండ, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేవరకొండ పట్టణంలో ఆదర్శ రైతు లోకసాని పద్మా రెడ్డి ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ప్రొడక్షన్ వార్షికోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ పాల్గొని ఆర్గానిక్ ప్రొడక్షన్ ను ప్రారంభించారు.
రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఆర్గానిక్ పద్ధతులను ఆమల్చడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. రంగారెడ్డి మరియు నల్గొండ జిల్లాలకు నీటి సౌకర్యం తక్కువగా ఉంటుందని, నాగర్ కర్నూల్ జిల్లాకు కాల్వల ద్వారా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులు అభివృద్ధి పథంలో నడుస్తున్నారని తెలిపారు. కేవీఎన్ రెడ్డి మాట్లాడుతూ, సేంద్రీయ ఉత్పత్తి పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ జీవన వైవిధ్యాన్ని పరిరక్షించడమే కాకుండా, సింథటిక్ పదార్థాలను ఉపయోగించకుండా వ్యవసాయం చేయడం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. సర్ ఆల్బర్ట్ హావార్డ్ ఆధునిక సేంద్రియ వ్యవసాయ పితామహుడిగా సూచించబడతారని, ఆయన





సాంప్రదాయ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూం నాగార్జున రెడ్డి, సమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కార్యకర్తలను కలుస్తూ, తమదైన రీతిలో సహాయ సహకారాలు అందిస్తూ, నిత్యము ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్నారు. మట్ట వెంకటయ్య గౌడ్ గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీకి శక్తివంచన లేకుండా కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇతర పార్టీల నేతలతో పోలిస్తే, మట్ట వెంకటయ్య గౌడ్ ముందంజలో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల రేసులో ఆయన ముందంజలో ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మట్ట వెంకటయ్య గౌడ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో కలిసి పని చేస్తూ కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఎలాగైనా



స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొంది, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ప్రజలతో అన్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ పిలిస్తే పలికే నాయకుడని వెల్దండ ప్రజలకు అర్థం అయిపోయింది. ఎలాంటి ఆటుపోటులనైనా ఎదిరించి పోరాడాలని కార్యకర్తలకు దేశానిర్దేశం చేసినట్టు సమాచారం.

## ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు
## - నారాయణ నామస్మరణలతో మార్మోగుతున్న ఆలయాలు



**యాచారం జనవరి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారంలో వెళ్లి విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారు జాము నుంచి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. యాచారం మండల పరిధిలోతక్కల్లపల్లి కొత్తపల్లి ... శ్రీ గోదాదేవి పద్మావతి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున యాచారం ఎస్ఎచ్ఓ ఏ. నర్సింహా రావు ప్రత్యక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమం లో తక్కళ్ళపల్లి , కొత్తపల్లి , మేడిపల్లి, మల్కి జ్గుడ ...గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు .

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభల నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ




**వెల్దండ, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని హిందువుల భక్తి, ఆధ్యాత్మికతతో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభల నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ కృష్ణారెడ్డి, ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారము ద్వారా స్వామిని దర్శించుకున్నారు. ఈ రోజు శ్రీ మహావిష్ణువు గరుడవాహన వానరుడై మూడు కోట్ల దేవతలతో కలిసి భూలోకానికి దిగివచ్చి, భక్తులకు దర్శనమిస్తాడు. అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి అని అంటారు. భక్తులు స్వామి వారి దర్శనం చేసి తమ ఆధ్యాత్మిక తృప్తిని పొందారు. ఈ ప్రత్యేక సందర్భంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం భక్తుల జీవితాలను ఆనందభరితంగా మార్చింది.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మిరియాల రాజయ్య,భూమిశెట్టి శ్రీనివాసులు




**వెల్దండ, జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని హిందువుల పండుగలో ప్రతి నెలలో వచ్చే పౌర్ణమి అమావాస్యలను విశిష్టంగా భావిస్తారు. పెద్ద పండుగలు ఇలాంటి తిథులుగానే వస్తుంటాయి. హిందూ క్యాలెండర్ ప్రకారం రేపే వైకుంఠ ఏకాదశి గడియలు ప్రారంభమయ్యాయి.
ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని, దేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాగర్ కర్నూలు జిల్లా బొమ్మశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్,రఘు,సంపత్.

# సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

**-ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని హైకోర్టు ఆదేశం**
**-గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ 24కు వాయిదా**



**హైదరాబాద్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**-మారనున్న మెట్రో ముఖచిత్రం**



**హైదరాబాద్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి. ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస-శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేట నుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర-దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్, అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈ మెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాలను కలపడమే కాకుండా నివాస, వ్యాపార వాణిజ్య కేంద్రాలను, ఔటర్ రింగు రోడ్డు ఇంటర్‌చేంజ్ కేంద్రాలను కలిపేలా మెగా మెట్రో మార్గం అందుబాటుకి వస్తే హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుంది.

# బస్సు టికెట్ ధరకే విమాన ప్రయాణం



**హైదరాబాద్,జనవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రైవేట్ ట్రావెల్స్‌లో సీట్లు దొరికినా భారీ రేట్లతో జేబులు గుల్లయ్యే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా రైళ్లు, బస్సుల్లో ప్రయాణానికి సుమారు 10నుంచి 14 గంటల సమయం పడుతుండడంతో కొందరు విమానాలవైపు దృష్టి సారిస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న 10,11,12 తేదీల్లో కాకుండా 13వ తేదీన వెళ్లే వారు 1-2 గంటల వ్యవధిలోనే తమ ఊళ్లకు ప్రయాణించేలా విమానయానాన్ని ఎంచుకుంటున్నారు. 13వ తేదీన హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లాలంటే విమానపు టికెట్లు రూ.5వేల నుంచి అందుబాటులో ఉన్నాయి. అయితే, ఒకరోజు ముందు (12వ తేదీన) ఏసీ స్లీపర్ బస్సుల్లో వెళ్లాలంటే రూ.6 వేల నుంచి 7వేల దాకా డబ్బు వెచ్చించాల్సిన పరిస్థితి ఉంటోంది. సీటును బట్టి రేట్లను నిర్ణయిస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు సంక్రాంతి డిమాండును సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా వైజాగ్ ఒక్కటే కాదు.. రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు సైతం ఆయా వెబ్‌సైట్‌లలో ఫ్లైట్ టికెట్ల ధరలు తక్కువగా కనిపిస్తున్నాయి. పండగకు వెళ్లేవారు సరిగ్గా ప్లాన్ చేసుకుంటే ఏసీ స్లీపర్ బస్సుకు వెచ్చించే చార్జీలతోనే విమానంలో ప్రయాణం చేయవచ్చని ట్రావెలింగ్ నిపుణులు సూచిస్తున్నారు.



# బాలకృష్ణతో నటించడం అదృష్టం

**ప్రగ్య జైస్వాల్**

‘ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.’ అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం ‘డాకు మహారాజ్’. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. ‘బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. ‘అఖండ’తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు ‘డాకు మహారాజ్’ లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది’ అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు ‘డాకు మహారాజ్’ విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.



# బీచ్‌లో ఛిల్ అయిన అలియాభట్

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.




# బాలయ్యకు తగ్గని క్రేజ్

## గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డాకు మహారాజ్ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. విడుదలకు ఇంకా రెండు రోజులే ఉండటంతో టికెట్ బుకింగ్ అప్‌డేట్ వచ్చేసింది. డాకు మహారాజ్ టికెట్ బుకింగ్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో టికెట్ బుకింగ్స్ ఇవాళ మొదలయ్యాయి. పరిమిత షోలతో బుకింగ్స్ మొదలైన గంటలోనే లక్షా 56వేలకుపైగా టికెట్స్ సేల్ అయ్యాయి. బాలకృష్ణ సినిమాకు క్రేజ్ ఎలా ఉందో ఈ వార్త మరోసారి చెప్పేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై హైకోర్టు అసంతృప్తి




గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.

# అమ్మో ఇమాన్వి..

## ప్రభాస్ హీరోయిన్ జోరు మామూలుగా లేదుగా..!



ఇమాన్వి.. ఇమాన్వి ఇస్మాయిల్.. ఈ పేరు గుర్తు పెట్టుకోండి.. రాబోయే రోజుల్లో ఎక్కువగా మాట్లాడుకోవాల్సి ఉంటుంది. ఎప్పుడొచ్చాం అన్నది కాదన్నయ్యా.. ఎంత స్పీడ్‌గా దూసుకుపోతున్నాం అనేది ఇంపార్టెంట్ అంటున్నారు ఈ జనరేషన్ హీరోయిన్లు. అందుకే ఒక్క సినిమా కూడా రిలీజ్ కాకుండానే అన్ని ఇండస్ట్రీల్లో రచ్చ చేయడానికి రెడీ అవుతున్నారు. మొన్నటికి మొన్న భాగ్యశ్రీ బోర్సే ఇదే చేసింది. మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయినా కూడా ఈమెకు చేతినిండా ఆఫర్స్ ఉన్నాయి. దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ లాంటి క్రేజీ హీరోలతో నటిస్తుంది ఈ బ్యూటీ. తాజాగా మరో హీరోయిన్ కూడా ఇలాగే మాయ చేస్తుంది. ఆమెవరో కాదు.. ఇమాన్వి ఇస్మాయిల్.ఎవరీ అమ్మాయి ఎక్కడా పేరు కూడా విన్నట్లు లేదే అనుకుంటున్నారేమో..? అందుకే చెప్తున్నాం పేరు గుర్తు పెట్టుకోండి తర్వాత మాట్లాడుకునే పేరు అవుతుందని..! ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న సినిమాలో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుంది. ఎక్కడో ఫారెన్‌లో రీల్స్ చేసుకునే ఈ అమ్మాయి అనుకోకుండా తన డ్యాన్స్ ట్యాలెంట్‌తో హను రాఘవపూడి కంట పడింది.. దాంతో దెబ్బకు జాతకం మారిపోయింది. ప్రస్తుతం ఫౌజీలో నటిస్తున్న ఈ బ్యూటీకి.. ఇది సెట్స్‌పై ఉండగానే మరిన్ని ఆఫర్స్ వస్తున్నాయి